# ప్రొద్దుటూరులో ప్రగతి బాట

- శరవేగంగా మౌలిక వసతుల కల్పన
- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- రూ.2.31 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాల ద్వారా రూ.23.51 కోట్ల లబ్ధి


నాడు-నేడుతో రూపుమారిన ప్రొద్దుటూరు జిల్లా పరిషత్ పాఠశాల


నిర్మాణం పూర్తయిన సచివాలయి భవనం

కంకిపాడు: ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం వేగవంతంగా సాగుతోంది. మౌలిక వసతుల కల్పన సమర్థంగా జరుగుతోంది. దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవటంతో ప్రొద్దుటూరు గ్రామం ప్రగతి బాట పయనిస్తోంది. ప్రొద్దుటూరు గ్రామం మండల కేంద్రమైన కంకిపాడుకు కూతవేటు దూరంలో ఉంది. విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారికి అనుకుని ఉన్న గ్రామాల్లో ఒకటి. గ్రామానికి కొణతనపాడు, యార్లగడ్డవారిగూడెం శివారు గ్రామాలుగా ఉన్నాయి. వ్యవసాయాధారిత ప్రాంతం.




**సమస్యలకు శాశ్వత పరిష్కారం**

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో రూ.2.31 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారు. గ్రామ సచివాలయ భవనం, రైతుభరోసా కేంద్రం నిర్మించారు. నాడు-నేడు కింద రూ.64 లక్షలతో జెడ్పీ, ఎంపీపీ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన పూర్తి చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం, ఎంపీ నిధులు, మండల పరిషత్, పంచాయతీ నిధులు వెచ్చించి గ్రామంలోని బీసీ కాలనీ, ప్రధాన గ్రామంతో పాటుగా జగనన్న లే అవుట్‌లో అంతర్గత రహదారులను రబ్బిష్, తారు, సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేశారు. మరో 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. రక్షిత మంచినీటి పథకం, అంతర్గత రహదారి, పైపు లైన్ల విస్తరణ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ప్రధానంగా బీసీ కాలనీలో అంతర్గత రహదారుల అభివృద్ధి ద్వారా వర్షం వస్తే నీరు ఇళ్ల చుట్టూ నిలిచి ప్రజలు పడే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపారు. దీంతో పాటుగా తాగునీటి పైపులైన్ల విస్తరణ చేపట్టారు.

**పరోక్షంగా రూ.6.25 కోట్ల లబ్ధి..**

సంక్షేమ పథకాల అమలుతో పరోక్షంగానూ ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అర్హత ఉన్న 133 మంది పేదలకు నివేశన స్థలాలను అందించి ఇళ్లస్థలాల సమస్యకు పరిష్కారం చూపింది. ఇంకా అర్హత ఉన్న పలువురు నుంచి అర్జీలు స్వీకరించి ఉన్నతాధికారులకు నివేదించారు. 1,748 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.6.25 కోట్లు మేరకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చింది. విద్యాభివృద్ధి, కుటుంబ ఉన్నతికి దోహదపడింది.

## ప్రత్యక్షంగా రూ.17.26 కోట్ల లబ్ధి..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాల ద్వారా సచివాలయం పరిధిలోని 4,931 మందికి రూ.17.26 కోట్ల మేర లబ్ధి చేకూరింది. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందేలా చర్యలు తీసుకోవటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం..



గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాం. బీసీ కాలనీలో మురుగు సమస్య పునరావృతం కాకుండా రహదారులు అభివృద్ధి, తూములు ఏర్పాటు చేశాం. గ్రామంలో పైపులైన్ల విస్తరణ, జగనన్న లే అవుట్‌లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాం. ప్రాధాన్యతా క్రమంలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం.

– ఈ.శివనాగలక్ష్మి, సర్పంచ్, ప్రొద్దుటూరు

| పథకం | లబ్ధిదారులు | జరిగిన లబ్ధి |
|---|---|---|
| జగనన్న అమ్మ ఒడి | 327 | రూ.1.47 కోట్లు |
| జగనన్న విద్యాదీవెన | 207 | రూ.71.99 లక్షలు |
| జగనన్న వసతి దీవెన | 164 | రూ.27.14 లక్షలు |
| వైఎస్సార్ రైతుభరోసా | 403 | రూ.1.83 కోట్లు |
| వైఎస్సార్ పంటలబీమా | 198 | రూ.1.60 కోట్లు |
| వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు | 153 | రూ.3.52 లక్షలు |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 126 | రూ.11.02 లక్షలు |
| వైఎస్సార్ పింఛన్ కానుక | 560 | రూ.5.13 కోట్లు |
| వైఎస్సార్ చేయూత | 254 | రూ.1.12 కోట్లు |
| వైఎస్సార్ ఆసరా | 531 | రూ.2.30 కోట్లు |
| వైఎస్సార్ సున్నావడ్డీ (డ్వాక్రా) | 652 | రూ.15.43 లక్షలు |
| వైఎస్సార్ కాపునేస్తం | 12 | రూ.4.95లక్షలు |
| వైఎస్సార్ ఈబీసీ నేస్తం | 46 | రూ.12.60 లక్షలు |
| వైఎస్సార్ కల్యాణమస్తు/షాదీతోఫా | 1 | రూ.50 వేలు |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 144 | రూ.56.56 లక్షలు |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 84 | రూ.6.61లక్షలు |
| హౌసింగ్ | 99 | రూ.1.35 కోట్లు |
| వైఎస్సార్ బీమా | 7 | రూ.14.30 లక్షలు |
| వైఎస్సార్ వాహన మిత్ర | 26 | రూ.6.90 లక్షలు |
| జగనన్న చేదోడు | 9 | రూ.2.20 లక్షలు |
| ప్రత్యేక కోవిడ్ సాయం | 887 | రూ.8.87 లక్షలు |
| జగనన్న తోడు (వడ్డీ) | 41 | రూ.20,966 |
| మొత్తం | 4,931 | రూ.17.26 కోట్లు |

**నాన్ డీబీటీ కింద జరిగిన లబ్ధి**

| పథకం | లబ్ధిదారులు | జరిగిన లబ్ధి |
|---|---|---|
| ఇంటి స్థలాలు | 133 | రూ.3.27 కోట్లు |
| జగనన్న విద్యాకానుక | 173 | రూ.12.28 లక్షలు |
| ట్యాబ్‌లు | 17 | రూ.2.24 లక్షలు |
| జగనన్న తోడు | 56 | రూ.10.42 లక్షలు |
| జగనన్న గోరుముద్ద | 179 | రూ.17.73 లక్షలు |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 153 | రూ.28.65లక్షలు |
| రేషన్ కార్డులు | 1037 | రూ.2.26 కోట్లు |
| మొత్తం | 1,748 | రూ.6.25 కోట్లు |

## క్లుప్తంగా

### పీహెచ్‌సీల్లో కాన్పులు జరగాలి



ఉంగుటూరు: పీహెచ్‌సీల్లో కాన్పులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ గీతాబాయి ఆదేశించారు. మండలంలోని ఇందుపల్లిలో ఆధునిక వసతులతో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీని జిల్లా వైద్య అధికారి బుధవారం సందర్శించారు. ఆమె పీహెచ్‌సీలోని అన్ని గదుల వద్దకు వెళ్లి వసతులను పరిశీలించారు. ఓపీ ఏ విధంగా ఉంటుందని తెలుసుకుని రికార్డులు తనిఖీ చేశారు. కాన్పులు పీహెచ్‌సీల్లోనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్‌ఎస్, మందులు నిల్వలు ఎప్పటికప్పుడు చూసుకుంటూ అన్ని ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ డాక్టర్లు బి.శిరీష, సుబ్బారావు, ఎంపీహెచ్‌ఈఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది వెంకటరాజు, జయలక్ష్మి, ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

### కౌలు వేలం ద్వారా రూ.11.37 లక్షల ఆదాయం

పెనమలూరు: మండల పరిధిలో రెండు ఆలయాలకు చెందిన భూముల కౌలు వేలం ద్వారా రూ.11.37 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఈఓ మాట్లాడుతూ.. పోరంకి గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీ వసంత వేణుగోపాలస్వామి, ఆంజనేయ స్వామివార్ల ఆలయానికి చెందిన ఆర్‌ఎస్ నంబర్ 420/1లో 7.75 ఎకరాల సాగు భూమికి 2024 నుంచి మూడేళ్లకు కౌలు వేలాన్ని ఆలయ ప్రాంగణంలో అధికారులు నిర్వహించామన్నారు. ఏడాదికి రూ.3,07,600 చొప్పున మూడేళ్లకు తలశిల శివశంకర్‌బాబు వేలంలో దక్కించుకున్నారని చెప్పారు. ఆలాగే తాడిగడప శ్రీ సీతా రామస్వామి ఆలయానికి చెందిన ఆర్‌ఎస్ నంబర్ 06లో 2.81 ఎకరాల సాగు భూమికి ఏడాదికి రూ.72 వేలు చొప్పున మూడేళ్లకు మన్నే రాజేంద్రప్రసాద్ హెచ్చుపాట పాడారని ఈఓ సుబ్బారెడ్డి చెప్పారు.

### దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయం వద్ద బుధవారం బాటసారులు, ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. దాత గుడిసేవ హరీష్ సహకారంతో మజ్జిగ అందించారు. ఆలయ చైర్మన్ బోయిన భాను ప్రదీప్ మాట్లాడుతూ.. దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం నిర్వహణకు సహకరిస్తున్నారన్నారు. వేసవి కాలం పూరయ్యే వరకు ఈ కేంద్రాన్ని కొనసాగిస్తామని చెప్పారు.

### పాత నేరస్తుడిపై పీడీ యాక్ట్

కోనేరుసెంటర్: జిల్లాలోని ఓ పాత నేరస్తుడిపై పీడీ యాక్ట్ అమలు చేస్తూ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కానూరు గ్రామానికి చెందిన కొండూరి మణికంఠ అలియాస్ కేటీఎం పండు అనే వ్యక్తి గడిచిన కొన్నేళ్లుగా అనేక నేరాలకు పాల్పడుతున్నాడు. గ్యాంగ్‌లను తయారుచేసి గ్యాంగ్ వార్లను ప్రేరేపిస్తున్నాడు. హత్యలు, హత్యాయత్నాలతో పాటు శారీరక నేరాలకు పాల్పడుతున్నాడు. అతనిపై జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 15 పైగా కేసులు ఉన్నాయి. పెనమలూరు పోలీస్ స్టేషన్లో మణికంఠపై రౌడీ షీట్ సైతం ఉంది. ఈ నేపథ్యంలో పూర్తి నేర ప్రవృత్తి గలిగిన మణికంఠ నేరాలకు సంబంధించి అనేక విధాలుగా తెలుసుకున్న జిల్లా ఎస్పీ సదరు నేరస్తుడిపై పీడీ యాక్ట్ అమలుపరిచేందుకు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు సిఫార్సు లేక పంపారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ అమలుపరిచి సబ్ జైలుకు తరలించారు.

### బిళ్లనపల్లిలో నారా భువనేశ్వరి పర్యటన

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి బుధవారం పర్యటించారు. గతేడాది సెప్టెంబర్‌లో చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో బిళ్లనపల్లిలో మనోవేదనతో మృతి చెందినట్లు పేర్కొన్న ఎదురువాడ కిరణ్, ఎదురువాడ బసవరావు కుటుంబాలను ఆమె పరామర్శించారు. తొలుత హనుమాన్‌జంక్షన్‌లోని అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిళ్లనపల్లి చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆమెతో గన్నవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఉన్నారు.

### ముగ్గురిపై బైండోవర్ కేసు

పెనమలూరు: పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో పోలీసులు వారిపై బుధవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం కానూరు అశోక్‌నగర్ పరిధిలో సిద్దిక్‌నగర్‌కు చెందిన అబ్దుల్‌లతీఫ్, సనత్‌నగర్ పెద్ద మసీదు ప్రాంతానికి చెందిన ఎండీ రబ్బాని, పోరంకి -నిడమానూరు ప్రాంతంలో తిరుగుతున్న యనమలకుదురు ఇందిరానగర్ – 2కు చెందిన షేక్.సులేమాన్ అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదన్నారు. దీంతో ముగ్గురిపై బైండోవర్ కేసు నమోదు చేశామని చెప్పారు.

## వైఎస్సార్ సీపీ అఖండ విజయమే లక్ష్యం

గన్నవరంరూరల్: మండలంలోని సావరగూడెం, జక్కులనెక్కలం గ్రామాల్లో బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్‌వీఆర్(రామిశెట్టి వెంకటేశ్వరరావు) మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు వైఎస్సార్‌సీపీకి అఖండ విజయం చేకూర్చే విధంగా కృషి చేయాలన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గడప గడపకు ప్రచారం చేయాలని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు, ప్రజలకు అందించిన లబ్ధిని వివరించాలన్నారు. సావరగూడెం సర్పంచ్ అట్ల నాగేశ్వరరావు, ప్రకాష్, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, మండల పార్టీ అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ కైలే శివకుమార్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి జలసూత్రం రామ్మోహనరావు, నాయకులు మేచినేనిబాబు, పడమట సురేష్, సూరెడ్డి మణిమ్మ, పేతురు, అర్జా విష్ణువర్ధనరావు, రాచమళ్ల యల్లారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా శ్రీహరిబాబు



ఉంగుటూరు: ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీహరిబాబు ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పురస్కారాన్ని అందుకున్నారని ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రోగామ్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు చేపడుతున్న శ్రీహరిబాబు ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా కాకినాడ జెఎన్టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రసాద్ రాజు చేతుల మీదుగా పురస్కారాన్ని బుధవారం అందుకున్నారన్నారు. జెఎన్టీయూ పరిధిలోని 108 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి నలుగురిని ఎంపిక చేయగా వారిలో శ్రీహరిబాబు ఎంపికయ్యారన్నారు. శ్రీహరిబాబును కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖర్, ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

# ఆశీలు ఆదాయం రూ.16.90 లక్షలు

- ఆశీలు వేలంలో అత్యధికం ఇదే
- బహిరంగ వేలంతో పెరిగిన ఆదాయం


ఉయ్యూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఉయ్యూరు: ఉయ్యూరు మున్సిపల్ ఆశీలు వేలంలో రూ.16.90 లక్షలు పలికింది. ఆశీల వేలం చరిత్రలో అత్యధికంగా మున్సిపాలిటీకి ఆదాయం చేకూరింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆశీలు బహిరంగ వేలం బుధవారం నిర్వహించారు. కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో అధికారులు బహిరంగ వేలం చేపట్టారు. గత మూడేళ్లుగా ఆశీలు వేలం ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని రూ.5.50 లక్షలతో వేలం ప్రారంభించారు. వేలంలో జంపాన రవికుమార్, ఆరేపల్లి నాగరాజు, జంపాన బసవ శంకర్ పాల్గొని పోటీ పడ్డారు. నువ్వా నేనా అన్నట్లు సాగిన వేలంలో రూ.16.90 లక్షలకు వేలం పాడి ఆశీలును బసవ శంకర్ దక్కించుకున్నారు. అత్యధికంగా వేలంలో దక్కించుకున్న బసవ శంకర్‌కు ఆశీలు వసూలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వేలంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, కౌన్సిలర్ గుంజా సుధాకర్, ఆర్‌ఐ రఘుబాబు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా 2021-22లో రూ.3.91 లక్షలు, 2022-23 లో రూ.4.05 లక్షలు, 2023-24లో రూ.8.47 లక్షలు ఆశీలు ద్వారా ఆదాయం లభించింది. 2024-25 సంవత్సరానికి రూ 16.90 లక్షలు పలికటంతో అంతా అవాక్కయ్యారు. గతంలో పోలిస్తే దాదాపు 130 శాతం పెచ్చు పలికింది.


**ఆదాయానికి సారథి గండి..**

మున్సిపల్ ఆదాయానికి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి గండి కొట్టారనే విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో ఆశీలు వేలంను నామమాత్రంగానే తన అనుయాయులకు కట్టబెట్టడంతో ఆదాయం అంతంత మాత్రంగానే మున్సిపల్ ఖజానాకు జమయ్యింది. ఈ సారి ఆశీలు వేలంను రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పారదర్శకంగా నిర్వహించాలని సూచించటంతో అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేసి బహిరంగ వేలం జరిపించారు. రాజకీయ పార్టీల నేతలు ఎవరూ జోక్యం చేసుకోకపోవటంతో పాటదారులు పోటీ పడి రూ.లక్షల్లో వేలంలో దక్కించుకున్నారు. ఫలితంగా మున్సిపల్ ఖజానాకు ఆదాయం పెరిగింది. ఈ పరిణామంపై ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

పెనమలూరు: బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి అనారోగ్యానికి గురై మృతి చెందిన ఘటనపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు శ్రీనగర్ కాలనీకి చెందిన పెయింటర్ బడుగు మహేష్(46) చల్లపల్లిలో బంధువు చనిపోవటంతో మంగళవారం బస్సులో చల్లపల్లికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అదే రోజు రాత్రి అతని బంధువు కల్యాణ్‌రావు బైక్‌పై విజయవాడకు బయలుదేరాడు. ఇద్దరు కలిసి బైక్‌పై కరకట్ట మీదుగా పెదపులిపాక గ్రామం వద్దకు రాగా మహేష్ తీవ్ర చాతినొప్పికి గురయ్యాడు. బైక్ నడుపుతున్న కల్యాణ్‌రావు కొద్ది సేపు బైక్ ఆపాడు. ఆ తరువాత సురేష్‌ను విజయవాడలో ఆస్పత్రిలో చూపించటానికి మరలా బైక్ ఎక్కించుకోని కొద్ది దూరం ప్రయాణించిన తరువాత సురేష్ తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు వదిలాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు బడుగు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అనుమానాస్పదమృతిగా కేసు నమోదు చేశారు.

## నున్నలో 90 మందికి వైద్య పరీక్షలు



నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామ సచివాలయం-2 విలేజీ హెల్త్ క్లినిక్‌లో నాల్గవ బుధవారం వైద్యులు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, జ్వరం తదితర వ్యాధులకు సంబంధించి డాక్టర్ విజయ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 90 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అనారోగ్య సమస్యలపై అశ్రద్ధ వహించరాదని చెప్పారు. అనంతరం పి.హనుమంతరావు అనే డయాలసిస్ పేషెంట్‌కు ఫ్యామిలీ ఫిజిషిన్ కాన్సెప్ట్‌లో భాగంగా వైద్య సేవలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం, కమ్యూనిటీ హెల్త్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పేదల భవిష్యత్‌కు భరోసా సీఎం వైఎస్ జగన్

**మంత్రి జోగి రమేష్**


కాటూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి జోగి రమేష్

ఉయ్యూరు: పేదల భవిష్యత్‌కు భరోసానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. మండలంలోని కాటూరు గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలో మంత్రి జోగి రమేష్‌కు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జోగి రమేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ జగనే సీఎం ఎందుకు కావాలనే ఆవశ్యకతను వివరించారు. ప్రతిపక్షాల కుట్రపూరిత రాజకీయాలు, అనైతిక పొత్తులను తెలియజేసి అప్రమత్తతతో వ్యవహరించాలని, ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి పెత్తందారులకు చెక్ పెట్టాలని కోరారు.

**కూటమి బంగాళాఖాతంలో కలుస్తుంది..**

మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. పెత్తందారులపై అంతిమంగా పేదలదే విజయమన్నారు. మేమంతా సిద్ధం యాత్రతో మాయ కూటమి వెన్నులో వణుకుపుడుతుందన్నారు. బస్సు యాత్రకు లభిస్తున్న ప్రజా స్పందనతో కూటమి బంగాళాఖాతంలో కలవటం ఖాయమన్నారు. పర్యటన అనంతరం కాటూరు కిషోర్ నివాసంలో మంత్రి జోగి రమేష్ రాత్రికి బస చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చీలి కల్పన, సర్పంచ్‌లు తుమ్మూరు సురేష్‌రెడ్డి, పానుగుమాటి బాలస్వామి, మండల అధ్యక్షుడు దాసే రవి, కో ఆప్షన్ సభ్యురాలు బందెల జ్యోతి, నాయకులు ఆరేపల్లి రజనీకాంత్, కాటూరు కిషోర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి


నున్నలో నాగుల్‌మీరాను సన్మానిస్తున్న ముస్లింలు

నున్న(విజయవాడరూరల్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ముస్లింలు పని చేయాలని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ షేక్ నాగుల్ మీరా పిలుపునిచ్చారు. నున్న గ్రామం టీచర్స్ కాలనీ మక్కా మసీదులో బుధవారం ముస్లింలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ గన్నవరం నియోజకవర్గం పార్టీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో పేదలకు అండగా ఉంటూ ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తాను ఉన్నానంటూ వైద్యసేవలకోసం, పిల్లల చదువుల కోసం, చిరువ్యాపారులకు తోపుడు బండ్లు అందచేస్తున్న వంశీమోహన్‌కు ఓటు వేయాలని చెప్పారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని తెలిపారు. అనంతరం వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమింపబడిన షేక్ నాగుల్ మీరాను కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఆజాద్ ముస్లిం కమిటీ ఉపాధ్యక్షుడు, గన్నవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బిల్డర్ నాగుల్‌మీరా, ప్రధాన కార్యదర్శి షేక్ సాజిద్ అలీ, సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి హిదాయతుల్లా, మస్జిద్, స్థానిక ప్రతినిధులు అబ్దుల్ రహీమ్, ఎండీ గౌస్, షేక్ సుభానీ, ఖుద్దూస్ పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొల్లనపల్లి


నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న న్యాయవాదులు

గన్నవరం: బార్ అసోసియేషన్ ఆఫ్ గన్నవరం శాఖ నూతన అధ్యక్షుడిగా న్యాయవాది గొల్లనపల్లి శ్రీనివాసరామచంద్రమూర్తి ఎన్నికయ్యారు. స్థానిక కోర్టుల ప్రాంగణంలో బుధవారం ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించిన ఆళ్ల కృష్ణకిషోర్ పర్యవేక్షణలో బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష ఎన్నికలో కోసూరి సుబ్రహ్మణేశ్వరరావుపై శ్రీనివాసరామచంద్రమూర్తి విజయం సాధించగా, ఉపాధ్యక్షుడిగా లోకం వేణుబాబు గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా రామకూరి ప్రకాశరావు, కోశాధికారిగా రామిశెట్టి విమల్‌కుమార్ ప్రత్యర్థి ప్యానల్‌పై విజయం సాధించారు. సంయుక్త కార్యదర్శిగా రాజశ్రీశారద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా కార్యదర్శిగా లంకా భగీరథి, ఈడే వాసవీ సంయుక్తంగా విజయం సాధించారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు కేవీ రమణ, ఎస్వీజీ నీరజ, అమర్తల సోమేశ్వరరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, టి.వెంకట్రావు, జి.భాస్కరరావు తదితరులు ఘనంగా సత్కరించారు.

# సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించండి


మురళీనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్నులు బకాయి ఉన్న వారు వెంటనే పన్నులు చెల్లించాలని తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన బుధవారం కానూరు మురళీనగర్ సచివాలయం – 5 పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానికులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి వడ్డీ మాఫీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంతో పాటు అంతకు ముందు ఆస్తి పన్ను బకాయి ఉన్న వారు ఈ నెల 31వ తేదీలోపు పన్నులు చెల్లించితే వడ్డీ మాఫీ చేస్తామన్నారు. ఆయా గ్రామాల్లోని సచివాలయ సిబ్బంది ప్రజలకు వడ్డీ మాఫీ విషయమై అవగాహన కల్పించి 100 శాతం పన్నులు వసూళ్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో పన్నులు చెల్లించకపోతే నిబంధనల ప్రకారం రెడ్ నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.

## శాస్త్రోక్తంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

ఉంగుటూరు: తేలప్రోలులోని పార్వస్‌పేట(మాను దగ్గర) కోదండరామాలయ జీర్ణోద్ధరణ, నూతన ఆలయ విగ్రహ, శిఖర ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం శాస్త్రోక్తంగా జరిగింది. టీటీడీ ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ తంగిరాల వేంకటకృష్ణ పూర్ణ ప్రసాద్ నేతృత్వంలో శ్రీమాన్ చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు విశేష పూజా కార్యక్రమాలు చేపట్టి ఉదయం 8.13 గంటలకు మహోత్సవం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాధాలను స్వీకరించారు. అన్నసమారాధనలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం గోవృషభ కల్యాణం, సీతారామ కల్యాణోత్సవం, పుష్పయాగం నిర్వహించారు.

## జీవనశైలి మార్పులతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

గన్నవరంరూరల్: సమతుల ఆహారంతో మంచి ఆరోగ్యం సొంతమవుతుందని మండల వైద్యాధికారి పి.శ్రీహర్ష చెప్పారు. మండలంలోని చనుపల్లివారిగూడెం, గోపవరపుగూడెం గ్రామాల్లో బుధవారం 110 మందికి 104 వాహన వైద్య సేవలు అందజేశారు. దీర్ఘకాల రోగులను పరీక్షించి వారికి మందులు పంపిణీ చేశారు. వేసవి కాలంలో నీటిని ఎక్కువ తాగటం ద్వారా వడదెబ్బ నుంచి రక్షించుకోవచ్చన్నారు. మందులను క్రమం తప్పక వాడాలన్నారు. డాక్టర్ సంధ్య, 104 వాహన వైద్య సిబ్బంది వైద్య సేవలందించారు.